జండు

బాలామృతం

బలహీనమైన లేత పిల్లలకు

పుష్టియును, బలమును ఆరోగ్యమును నిచ్చును.

ధర బుడ్డి 1 కి రు 0-12-0

క్యాటలాగుకావలసినవారు ఈక్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

మదరాసు రాజధాని ఏజెంట్లు —

దామోదర్ అండు కంపెనీ,

118 సైనప్పనాయకన్ వీధి, మదరాసు

జండు స్వచ్ఛమైన మందులను ఆంధ్ర దేశములో జండు ఏజెంట్లవద్దనే కొనవలయును. ఇతర చోట్లలో కొనరాదు.

ప్రకటన

మా పేటెంటు ఔషధములు-సమస్త శాస్త్రీయ ఔషధములు, చరక సంహితే విగయిరా గ్రంథములు మావద్దనూ - మా ఏజంట్లు అందరివద్దను కూడా దొరుకును. కేట్లాగు ఉచితము. అడ్రసు:—

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు,

రాజమండ్రి (M. S M. Ry.)

తూర్పు గోదావరిజిల్లా.

లక్ష్మీ బ్రాండు.

(అజ్మీరు)

శుద్ధ అఫీమ్

అన్ని రోగములను శీఘ్రముగ పోగొట్టును

అమరచంద్ శోభాచంద్, P. T. Madras

మలబంధంతో బాధపడేవారికి ఇప్పటికి విమోచనం కలిగింది

శ్రేయస్కరమైన సాధనం

పర్గో-లాక్సు

తీసికొనుండు ఆమెరికన్ 5 బిలియన్ల విత్తలు

ఏజంట్లు లేనిచోట ఏజంట్లు కావలెను

DAWN & CO., KALBADEVI, BOMBAY 2

ఆనాడు-ఈనాడు

[కథ]

"జాబాలి"

ఆనాడు:

"పొడుగాటిముక్కు, నల్లటిగడ్డం, తలనిండా జడలూ, కాషాయగుడ్డలు వేసుకుంటాడు. అలాంటివారిని మీరు చూశారా అమ్మా?" అని ఒకావిడ ఊళ్లో ఒకచోట కూడిన అమ్మలక్కల్ని అడిగింది.

"ఏమో బైరాగులంతా ఒకలాగే ఉంటారు. గుర్తు ఏమి తెలుస్తుంది?"

అన్నది ఒకావిడ.

"కాదు తల్లీ! ఆ ముఖం చూస్తే మర్చిపోలేరు! ముఖాన పట్టెడువిభూతి, పీపున పులిచర్మం-సాంబశివుడులాగా ఉంటాడు!"

"ఏమో చూసినగుర్తు లేదు!" అని చెప్పారు అమ్మలక్కలందరూ.

"నా ఖర్మమమ్మా" అని నిట్టూర్చింది కొత్తావిడ "రెండురోజులనించి కాళ్లకి బలపాలు కట్టేట్టు తిరుగుతున్నాను. ఆయన దర్శనమే కాలేదు. నిన్న ప్రక్క ఊరులో కనుక్కుంటే రెండురోజులక్రితం ఆఊరు వచ్చి పోయారని తెలిసింది. ఈఊరుకూడా వచ్చి ఉంటారేమోనని వచ్చాను. ఇంతకీ నా దౌర్భాగ్యం మిలా ఉంటే బాగేలా కనిపిస్తారు!"

అమ్మలక్క లందరికీ ఆ అపరశివుణ్ణి గురించి తెలుసుకోవాలనే ఆతృతా కలిగింది. "ఎవరమ్మా ఆ మహాత్ముడు?" అన్నారు అంతా ఏకగ్రీవంగా.

"నిజంగా మహాత్ముడేనమ్మా ఆయన మా చెల్లెలికి పిల్లలు లేకపోతే ఒక్కవేరు ఇచ్చి పోయాడు. అది కట్టుకున్న పదిపెళ్లికి పండంటి కొడుకు కలిగాడు. ఆ బిడ్డకి ఏమి పేరు పెట్టుకోమంటారో కనుక్కుపోదామని తిరుగుతున్నానమ్మా. అమ్మో! రెండురోజులముందు వచ్చి ఉంటే కనిపించేవాడు ఆయన. ఇంతకూ నారాత ఇలా ఉంటే ఒకరేం చేస్తారు!" అని నెట్టిపోయిందామె.

అమ్మలక్కలింకా ఆమహాత్ముణ్ణిగురించి వర్ణించనే లేదు. ఇంకో ఆవిడ వచ్చింది.

"తలనిండా జడలు, నల్లటిగడ్డం, పొడుగాటిముక్కు" ఆమెమాటలు పూర్తికాలేదు. అమ్మలక్కల్లో ఒకావిడ అంది:—"మేము చూడలేదమ్మా, ఇప్పుడే ఒకావిడ ఆయన కోసం వచ్చిపోయింది."

"అలానమ్మా, నాఖర్మం ఇలా ఉంటే నా లెలా కనపడతారులే నాకు. ఇంకా ఎన్నాళ్లు తిరగాలో ఈపాడుకష్టపు! చూడండమ్మా ఈకాసు మూట కట్టుకుని రెండ్రెళ్లనించి తిరుగుతున్నాను ఆయనకోసం. కనపడలేదు. ఏమి చెయ్యిచలవమ్మా ఆయనది మా అబ్బాయి బ్రతిక ఇని క్రింద పెట్టాను. క్రిందినించి వచ్చాడో మహాత్ముడు ఒక్క పొట్టాం ఇచ్చాడు. ఆయన అటు దాటిపోయాడో లేదో వీడు ఇటు లేచికూర్చున్నాడు! ఏమి మాయమ్మా ఆయనది! ఎక్కడికి పోయినా అంతే. మొన్న ప్రక్క ఊళ్లోకూడా ఇట్లాగే చేసేవరకు సూరంతా వచ్చి ఎగబడ్డారట. కాని ఏమీ అయాన... ఇట్లా మాయమాయ్యాడో అంతు లేదు. వెళ్తానమ్మా! దాహం ఉంటే కొంచెం ఇప్పించండి."

ఒకావిడ మజ్జిగ తెచ్చి ఇచ్చింది. కొత్తావిడ త్రాగి లేపుకుంటూ వెళ్లిపోయింది.

ఇది జరిగిన రెండురోజులకు ఆ అపరసాంబశివుడు అదే ఊళ్లో కనిపించాడ. అమ్మలక్క లందరూ అతిన్ని-అతను ఎంతకాదన్నా-గుర్తించగలిగారు. పిల్లలులేని వాళ్లంతా తాయిత్తులు తీసుకున్నారు. నలతగా ఉన్నవాళ్లంతా మందు పుచ్చుకున్నారు. ఆయనవద్దని వెడుతుకుంటున్నప్పటికీ ఆడవాళ్లు అతనికి కట్నాలు చెల్లించటం మానలేదు—తర్వాత ఆయనకోసం మళ్లీ ఎక్కడ తిరగగలమని.

ఈఊళ్లో మాత్రం ఆ అపరశివుడు ప్రజల పత్తిడినించి తిప్పించుకో పారిపోలేదు. దారురాళ్ల కోరికలన్నీ తీర్చి ఊరిబయట స్మశానంలో గంగా పార్వతులకు కలుసుకున్నాడు.

అతని మందు రోగాన్ని కుదర్చలేదు.

అతని వేర్లు పిల్లల్ని పుట్టించలేదు.

అతని పంచనమాత్రం కొద్దికాలానికి అంతా కనుక్కున్నారు.

* * *

ఈనాడు:

"కోలమొహమూ, గొన్గలగొన్గలక్రాపూ, కద్దరుగుడ్డలూ, వెంట నలుగు రైదుగురు శిష్యులుంటారు. ఈ ఊరు వచ్చారండోయ్! అదిగో ఇదిగో అని ఇద్దరు యువకులు ఊళ్లో పంచాయతీ తీరిన జవాన్ని అడిగారు.

"ఏమో, ఇప్పటికాదు కుర్రవాళ్లంతా అట్లాగే ఉంటారు. ఫలానా అని ఎలా తెలుస్తుంది?" అన్నాడు ఒకముసలాయన.

"కాదండీ, ఆయనముఖం చూస్తే మర్చిపోలేరు! బ్రహ్మతేజస్సు. చూడగానే గొప్పవాడని గ్రహిస్తారు!"

"ఏమో ఆగొప్పవాణ్ణి చూసినగుర్తు లేదు" అన్నాడు ఒకడు.

"మా దురదృష్టం లెండి. వారం రోజుల నించి తిరుగుతున్నాము వారి ఉపన్యాసం వినాలని. వారితో కలిసి దేశసేవ చెయ్యాలని. ఆభాగ్యం అందరికీ లభించవద్దూ! మొన్న రామానుజంపేట పోతే ఇవ్వాళ ఈ ఊరు వచ్చి మీటింగు పెడతారని తెలిసింది. చస్తూబతుకుతూ వచ్చాను." అని నిట్టూర్చారు కుర్రవాళ్లు.

గ్రామ పెద్దలు పాపమా యువకుల్ని ఓదార్చారు...

"ఎవరు నాయనా ఆమహాత్ముడు? ఏమి శక్తులున్నయేం ఆయన దగ్గర?" అని అడిగాడు ఒకరు.

"ఒక శక్తి ఏమిటి? ప్రజాశక్తి అంతా ఉంది ఆయనచేతులో. ఆయన తలుచుకుంటే విప్లవజ్వాలలు రేగుతాయి, రాజ్యాలు తల్లక్రిందు లౌతాయి. ఆయన చెప్పినట్టు నడుచుకుంటే రైతుల ధాన్యానికి మంచి నర వస్తుంది. రైతుకూలీలకు రెట్టింపుకూలి వస్తుంది. ఎన్నని చెప్పేది?"

ఈ అపరమహాత్ముడి గుణగానం చెయ్యలేక యువకులు ఆగిపోయారు. ఊళ్లోవాళ్లు ఆయువకులకు అతిశేషుడిలాగా బయ్యినాలుకలు లేనందుకు విచారపడ్డారు. ఇంతలో జండాలు పట్టుకున్న యువకులు ఇద్దరు అక్కడికి వచ్చారు. పాపం వారు కూడా ఆ అపరమహాత్ముడికోసమే తిరుగుతున్నారట. ఊళ్లో దాహం తీసుకుని పురస్త్రీలను అడిగారట ఆమహాత్ముడి సంగతి-స్త్రీలకు తెలియదట. అందుకని ఊళ్లో పెద్దల్ని అడిగిపోదామని వచ్చారట. కాని ఇక్కడా వారికి ఆమాటే చిక్కలేదు.

"మాదురదృష్టం. మాశరీరం ఆమహాత్ము భావుడిద్వారా దేశానికి అర్పించే యోగ్యత లేదు" అని నిట్టూర్చారు. అందులో కొంచెం ఈడుమగిలి కనిపించే ఆవిడ నిరాశతో మూర్ఛపోవటానికి సిద్ధమయింది.

ఊళ్లో పెద్దలు వాళ్లమహాడా వోదార్చారు. ఇది జరిగిన అరగంటకు జయజయధ్వనులతో అరడజనుమంది యువకులు అక్కడికి వచ్చారు. అదివరకే వర్ణన విని ఉండటంచేత అపరమహాత్ముణ్ణి గుర్తించటంలో ప్రజలు పొరపాటుపడలేదు. యువకులు ప్రజానాయకుణ్ణి చూడగానే ఉప్పొంగిపోయారు. చుట్టుప్రక్కల ఇళ్లకు పోయి కుర్చీలూ బల్లలూ తెచ్చారు. యువకులు ఇంటింటికీ పోయి ప్రజానాయకుడు వచ్చాడని చెప్పివచ్చారు. ఊళ్లోవాళ్లంతా అక్కడికి చేరారు. సభ ప్రారంభమైంది.

"నేను ఈగ్రామంలో ఆగి ఉపన్యసిస్తానని అనుకోనేలేదు. మిమ్మల్ని అందర్నీ చూచినమీదట నాకు వదిలిపోవటానికి కాళ్లు రాలేగు. ఇది నా అదృష్టం!" అన్నాడు ప్రజానాయకుడు.

"మీది కాదు, మాది!" అన్నాడు ఒక యువకుడు. "నిజం" అని ఆడవాళ్లందరి తరఫునా ఒక యువతి సమర్థించింది.

"ఈనాడు సుమ్మర ప్రభుత్వం మన నాయకులను నిర్బంధించింది. కాని ఎంతో కొలది వారు నిర్బంధంలో ఉండరు! వారిని వదలి పెట్టించే తాళపుచెవులు మనదగ్గరే ఉన్నై" అన్నాడు ప్రజానాయకుడు.

ప్రజలంతా తమతమ తాళపుచెవులు తడిమి చూసుకున్నారు. కొంతమంది అమాయకులు ప్రభుత్వపు అమాయకత్వానికి లోనైన సంతోషించారు. పోలీసులు చూడకుండా విడిపించుకు రావాలనికూడా నిశ్చయించుకున్నారు. ఒక వెర్రివాడు — "అయ్యా, చూడండి ఈతాళపుచెవులు పడతయ్యేమో!" అన్నాడు.

ప్రజానాయకుడు ప్రశ్నించినవాడి అజ్ఞానానికి నవ్వుకున్నాడు. "తాళపుచెవులంటే ఇవి కావు. ప్రజాభిప్రాయం. ఒక్కకోటి సంతకాలు కావాలి మనకు. అంతకూ ఏకగ్రీవంగా మా నాయకుల్ని మాకు తక్షణం పూలలో పెట్టి పొప్పగించాలని ప్రభుత్వానికి అర్జీలు పెట్టాలి"

ప్రజలకు ఇది చాలా సులభమైన పని. వీరు చాలటం లేదనీ, వంతెనలు కావాలనీ, కొత్తకాలవలు వెయ్యాలనీ అర్జీలు పెడుతూనే ఉంటారు. అక్కడ చేరిన వారంతా తలా రెండు సంతకాలూ, తలా రెండు నిరాకరణలూ పెట్టారు. ఒక్కరీము పేపరు కర్చయింది. ప్రజానాయకుని అనుచరులే కాగితం సప్లయి చేశారు. ప్రజల పహకారానికి ప్రజానాయకుడు చాలా సంతసించాడు:—

"చాలు! ఇక మన నాయకులు విడుదల అయినట్టే. ఇకముందు కూడా ఉద్యమం అవసరమైతే ఒక మనిషికి నలుగురు మనుషులం కావాలి. ఇక్కడే ఉంది ప్రజాశక్తి. ఆడవారూ, పిల్లా పెద్దా, హిందూ ముస్లిం—అందరూ, అన్నిజాతులూ ఐక్యతకావాలి. అప్పుడు మనం ఏది తలుచుకుంటే అది జరుగుతుంది. కాని కుమ్మర ఆదవాళ్లు గచ్చకాయ పడవేస్తే ఎంత అపకారం కలగజేస్తుందో తలుచుకో మనలోకూడా పంచమాంగదళం ఉంటే అంత అపకారం కలుగుతుంది! అక్కడ ఉన్నప్పటికీ ఏరికెయ్యాలి!"

"ఎక్కడుందీ పంచాంగం?" అన్నాడ ఒక ముసలాయన.

"పంచాంగం కాదు. పంచమాంగదళం. అది మనలోనే ఉంది. ఈ దేశంలో ఉంది! ఈ జిల్లాలో ఉంది! ఈ ఊళ్లో ఉంది! ఎక్కడ ఉంది!"

మళ్లీ ఇంకోమాటు చట్టూమాకువ్వా 6 ప్రజలు. నాళ్లకేమీ అంతుపట్టలేదు.

"మనం ఈ పంచమాంగదళాన్ని ఏరివెయ్యాలి అవసరమైతే మనం ఇంతకంటే గుహత్తరమైన త్యాగాలు చెయ్యాలి. మీరు సిద్ధమేనా?" అన్నాడు ప్రజానాయకుడు.

ప్రజలు సిద్ధపడలేదు. ప్రజానాయకుణ్ణి తరుచుకుంటూ వచ్చిన యువతిమాత్రం ఆవేశంలో తన్నతను మరచిపోయింది. ముక్కులు ఎరకచేస్తూ ఉంది. ప్రజానాయకుడు జవాబుకు ఎదురుచూడలేదు. మంచి ఆవేశంలో చెప్పుకు పోతున్నాడు.

"దేశంకొరకు దేన్నీ లెఖ్ఖచెయ్యకూడదు! మన నాయకులుచేసిన పోరాటాన్ని మనకూడా. వా రీమధ్య మనల్ని తప్పుదోవకి తీసుకెళ్లారు. విజా మనం వాళ్లని క్షమించాలి. వాళ్లని దిద్దాలి—"

"ఆహా, ఏమితమ్ము మన గురువుగారివి" అన్నాడు ఒక యువకుడు.

"ఏమి విశాలహృదయం" అన్నాడు రెండో యువకుడు ప్రక్కను వంతగా.

"అవసరమైతే వాళ్లకోసం, మనదేశంకోసం ఎన్నిత్యాగాలైనా చేయాలి. డబ్బులెక్క చెయ్యకూడదు! ఆస్తులు లెక్క చెయ్యకూడదు! భార్యా బిడ్డల్ని లెక్క చెయ్యకూడదు. భర్తనూ అత్తను లెక్కచేయకూడదు. మనం మన నాయకుణ్ణి విముక్తికోసం దేశరక్షణకోసం, ఫాసిస్టు మూకల శాసనంకోసం మన ప్రాణాల్ని అర్పించటానికి సిద్ధంగా ఉండాలి!"—ఉపన్యాసం పూర్తి కాకమునుపే పూర్వం ముక్కులు ఎగరవేస్తున్న యువతి లేచిందికేక వేస్తూ—"ఇదుగో తీసుకోండి. నన్నే మైనా చేసుకోండి, నేను దేశదాసిని" అన్నదీ తాళిబొట్టు తెంచి యిస్తూ.

ప్రజలంతా దిగ్భ్రమ చెందారు. ఆ యిద్దరు యువకభక్తులూ చప్పట్లు చరిచారు ప్రజలు అలాగే ఉండి పోయారు. యువకులతో కలవలేదు. ఇంతలో రెండోయువతి లేచి బంగారుగాజులు తీసి ఇచ్చింది... ఇద్దరుయువకులూ ఒక్కరొక్కగా పోయి "మేము దేశదాసులం, మా ఆస్తులు పంచుకుపస్తాం. మ మ్మల్ని మీ శేమైనా చేసుకోండి. నిప్పులో మాకమంటే దూకుతాం. ఇప్పుడీ వేదికమీదినించి తల్లక్రిందుగా పడమంటే పడతాం" అన్నారు.

"మీ దేశభక్తిపరీక్షించనక్కర్లేదు. మీరు ధన్యులు!" అన్నాడు ప్రజానాయకుడు. వాళ్లిద్దర్నీ చెరో చంకలోకి తీసుకున్నాడు.

ఇంతలో ఆడవాళ్లల్లో కొంచెం చలనం బయలు దేరింది. ఆ యిద్దరు యువతులూ "మీ రేం ఇస్తారు, మీరేం ఇస్తారు?" అంటూ అందర్నీ అడుగుతున్నారు. ముందు అడిగితే ఇవ్వనివాళ్లుకూడా ఒకరు ఇవ్వడం మానే ఇచ్చారు. భిక్షించుకు కూర్చున్న వాళ్లదగ్గర్నించికూడా యువకులు వసూలు చేయగలిగారు. అంతా బండి బంగారమే యూట ప్రజానాయకుడి చేతికి చేరింది. అతని ముఖం ఆనందంతో వికసించింది.

"ఈ మూటలో ఉండేది బండి బంగారం కాదు; ప్రజాశక్తి! ప్రజాశక్తితో కానిపని ఏమీ లేదు! నిజంగా మీలో ఇంత శక్తి ఉన్నదని మన చెనకటి నాయకులకు తెలియదు. మీరు తలుచుకుంటే ఏమైనా చేయగలరు! మీరు ధన్యులు. మాకు కాలాతీతమయింది. ఇంకో గ్రామం పోతాము" అన్నాడు ప్రజానాయకుడు.

గ్రామస్తులు ఆయన్ని పోనివ్వలేదు. ఆ రాత్రి వారికీ, వారి పాత శిష్యులకీ, కొత్త శిష్యులకీ విందుచేసి అంతా చందాలు వేసుకుని ప్రజాశక్తిమూటలో ఇంకా కొంత లెఖ్ఖం కలిపారు.

ప్రజానాయకుడు చెల్లిపోయి చాలాకాలమైంది. అన్ని గ్రామాల్లోనూ ప్రజాశక్తి ఇలాగే ఘనీభవించింది. కాని, నాయకులు ఇంకా విడుదల కాలేదు! ఫాసిస్టు నాయకుల భయ మింకా మనజేరానికి తప్పలేదు! ఏనా మన ప్రజానాయకుని పాలిటిక్సు మాత్రం ప్రజలింకా అర్థం చేసుకోలేదు.

ఒక అభ్యుదయ రచన.



మృత్యువునకు

సహజ విరుద్ధకారణములు

ప్రతి పెట్రోలియం డబ్బీకూడా—యుద్ధం యింతకాలం పుంటుందో అంతకాలమూ వాటా అమాల్యమైనది. ఈ పరిస్థితులలో చాలా జాగ్రత్తపాలు వగయిదాలు—విదుగా ఉపయోగించు పీజిపాకుండేట్లు వాడకు పొయాలుండడము - శోచనీయము.

ఉదాహరణకు: తెల్లవు కాంతకమో పరేడోపోనిన పిపా, ఆ తరువాత చమురు నిల్వచేయడానికి మరి పనికిరాదు. పెట్రోలు డబ్బాలో లూబ్రికేటింగ్ ఆయిల్ పోస్తే, ఆ తరువాత ఆ డబ్బాలో పెట్రోలు నిల్వచేయడానికి వీలులేదు.

దబ్బాలూ పీపాలు, డ్రమ్ములు—అవి పేలిపోనమైతే తయారుచేయబడినవో అవిగాక తదితరములు వాడితే ఆ తరువాత వాటిని పరిశుభ్రముచేయుట చాలా కష్టము; తమరు అది సాధ్యముకానిది. అందువల్ల యే పీపా, డబ్బా యే రకము చమురుకోసం తయారు చేయబడితే దానికి వాడుతూవుండడము ముఖ్యం.

చమురు పీపాలు చాలాతక్కువ

వాటిని జాగ్రత్తగా చూడండి

కొనుగోలును అతిశీఘ్రముగా చేయండి

BSCK-61TC. ఈ బర్మా-షెల్ ప్రకటన

ఆనందమయి జీవితము

"ఇది మంచి బలమును ఇరువురకును వృద్ధిచేయును."

ఈశ్వర్స్ "రత్నపురుష"

ఈశ్వర ఫార్మసీ, మద్రాసు.

బయో-టోన

మీబిడ్డల ఆరోగ్యమునకు

దివ్యమైన బయో కెమికల్ టానిక్. సహజసిద్ధమైన ఎముక పుష్టిని, ఆరోగ్యకరమైన దేహదార్ఢ్యమును చేకూర్చును. ఇది రుచిగానుండును. పిల్లలు దీనిని ఉల్లాసముతో సేవించెదరు. సీసా ఖరీదు రు 2-0-0. తపాలాఖర్చు అదనము. కోరినవారికి పూర్తివివరములు పంపబడును. ఉత్తర ప్రత్యుత్తరములు ఆంగ్లమున వ్రాయుడు.

ROY & COMPANY.,
Princess Street, Bombay 2

దేశీయవైద్యమున నమ్మకము లేనివారుగూడ ఆశ్చర్యపడిరి

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి

కాంగ్రెసుయొక్క సిఫార్సులు

"బాధపీడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగ పాఠకులను కోరుచున్నాము."

—కాంగ్రెస్, డెల్హీ.

మరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యములగురించిగాని యెవరికైన సందేహమున్నయెడల వారు మహాజహాన్‌పూరులోని మా ప్రధానకార్యస్థానమునకు విచ్చేసి అన్నివిషయములలోను సందేహనివృత్తి జేసుకొనవలెను. (పబ్లిషర్)

కొలదికాలముక్రిందట పండిత్ గాజూర్ దత్ శర్మ వైద్యభూషణుడనూ, ధనాల్ పూర్ నవాబుయొక్క మామగారను ఖలీఫాయత్ మొహమ్మద్ ఖాన్ గారికి జరిగిన సంభాషణను "దేశ ఉపకారిణి" యనుపేరు ప్రకటించి ఒక ముసలివారు వాడు క్షయజ్వరాతిశయంతో బాధపడుచుండు మహాక్షత్రియ రత్నమొకనికి ప్రసాదించిన ఔషధమును పాదభాటున ఒకేసారి పుచ్చుకొనినయెడల, దానివలన తీవ్రంగా అతడు మూడు వివాహములు చేసికొనెనని యీ ఖాన్ గారు శర్మజీతో చెప్పెనట కర్మశ్రీ ఆ మహాత్ముని దర్శించి సదరు ఔషధముయొక్క ప్రక్రియను తెలుసుకొనగల్గెను. మేముకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి, నిరాశాజీవులగు లక్షలాది వ్యాధిగ్రస్తులకు నాడితిమి.

దానివలన కొద్దిరోజులు తిమిరు రోగులకు లాభమే కలుగుచు, ఆరోగ్యము చేకూరినదని తెలియజేసిరి. ఇంద్రియవ్యవస్థ, నపుంసకత్వము, బలహీనత, అకాలి తేకపోవుట, ఉబ్బసము, దగ్గు, ఇంటేరా, రోగ్మ పరిశోధము, బ్రాన్ ఆజ్ సీక్ వ్యాధులు, అతిగా తిమిరగైరాలున్నూ, స్త్రీల వ్యాధులకు రోగాలన్నూ, రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. జి. యస్ ఏ. ఎం. బి. యస్ యు, సూపరింటెండెంటు, పెరియార్ డాక్టర్ విల్లా (మ. దా. న్యూ) మహాశక్తిదాత వాడవలన నాలుమందులు తనకుగల అపమృత్యువును పోయినదని తూ॥ 12 పా॥ సూచ్చివయియ తెలిపిరి. రంగూన్ లోని శ్రీ దత్తగారికి చదరాలనుగారన్న మా వ్యాధిపోయెను. భోపాల్, రాజకుమార్, బాలాఘాట్, యీ ఔషధము నురణించుచున్నయెడల ప్రాణమును కాపాడెనని తెలిపిరి. బరేలీ యందలి ఆర్. యస్. గారికి అతి మూత్రవ్యాధి నిమ్మళించెను. ఆఫ్రికాలోని ఆర్. యస్. నందగోగారు ప్రపంచమునందలి వీనితో సమానమైన ఔషధములేదనిరి.

పైనారు గాక, కాశ్మీర్ యస్టేట్ గవర్నరు, కె. బి. సి. హెచ్. కుషిమహమ్మద్, రాజా బహదూర్ ఆఫ్ కాలింపూరి స్టేట్, మొదలగువారు మహాశక్తిదాతను వేనోళ్ళపొగడియున్నారు దాని ప్రక్రియ మా పేరుతో ఇండియా గవర్నమెంటువద్ద రిజిస్టరు కాబడియున్నది.

తయారుచేయు విధము:— 20 తు॥ స్వచ్ఛమైన ఉక్కుపొడి, 1 తు. స్వచ్ఛమైన తెల్ల నాభి, 1½ మావ భీమసేని కర్పూరము నృతపుమూరి రసంలో కల్పినూరి 5 శేర్ల పడకలతో పుటము వెయ్యవలెను. దానికి ఒక తులం హరతాళవర్కు, 1½ మావ భీమసేని కర్పూరముతో కల్పి నూరి మరల పైవలెనే పుటము వేయవలెను. మూడవసారి ఒకతులని శుద్ధిచేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము మామచేర్చి నూరి నాల్గవగారి ఒక తులం స్వచ్ఛమైన గంధకామ్లసారం 1½ కర్పూర్ భీమసేని మామచేర్చి పుటము వేయవలెను. మరల పై నాల్గువిధములు తిరిగి నాల్గేసిసార్లు చేయవలెను. అనగా మందు మొత్తము 16 సార్లు పుటము పెట్టవలెనని ఎండబెట్టి, సరికిసరి "ఇంద్రబాధు" చేర్చి, ఒక ఇనుప పెనుమీద కాల్చి "ఇంద్రబాధు" మనిని తీసివేసి, మందు మిత్తిగానూరి, తర్వాత ఒక కుండలో పెట్టి మామిలో లోతుగా పాతిపెట్టి నాల్గునాళ్లు లుంచిన పెనుక తీసి ఉదయం ½ రతి గాయంత్రం ½ రతి చొప్పున ఔషధమును రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవించవలెను. ఇతర వివరములు తెలిసినగోరారు రు 0-1-3 పోస్టు బిళ్లలు పంపుడు. శ్రీ మాతాదులు (40 రోజులకు) రు 6-14 ప్యాకింగు పోస్టేజిచేర్చి). విదేశములనుండి తెప్పించుకొనువారు అర్డరుతోపాటు 1 పౌండ్లింగులు మనియార్డరు ద్వారాగాని, లేదా పోస్టల్ అర్డరు ద్వారాగాని పంపవలెను.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd)
No. 407, Cawnpore (U. P.)

H. O. Shahjahanpur.

Our Agents:—
1. Mr. Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat, Benares City
2. Pt. Nathu Ram Sharma, Maharishi Ayurvedic Karyalaya, Khari Booli, Delhi
3. Mr. C. J. Madappatta, Roman Catholic Church, Pappensisseri (P. O.) N. Malabar (S. I.)

మా ఔషధము పోలిన యితర వికుండలకు మోసపోకుడు.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు.



చదరంగము

మంత్రిబంటు గేంబిట్టు

శ్రీ భట్లపెనుమర్తి రామకృష్ణారావు

తెల్లకాయల ఆటగాడి చేతుల్లో యీ గేంబిటాట చాలా ఉపయోగకరమైన ఆయుధం. కాని ఆటసాగే విధానం చదువుకుదనంగానీ, ఆటకి మార్గాలకు అవకాశం కానీలేని కారణంచేత ఆట ప్రథమదశలో యేమీ ఉపయోగపడదు. అందువల్ల ఉపయోగం, మార్పు ఆటలో చదువుకుదనమూ కోరుకొనేవాళ్లు 1. బరా 4 తో ప్రారంభించి యెప్పటికప్పుడు కొత్త పంథాకోసం ప్రయత్నిస్తుంటారు. మంత్రి బంటాటకు, రాజు బంటాటకు గల ప్రధాన తారతమ్యాలను గురించి యివివరకొక వ్యాసంలో వ్రాసియున్నాను. ప్రస్తుతాని కొక్కమాట చాలు. ఆట సమానంచేయగల ధైర్యముండి గలుపుకోసం ప్రయత్నం చేసేవారికిది పనియైన ఆట. 1.2 మ 4 తో ప్రారంభించి 2. బమళ 4 తో గాని లేక రెండో యెత్తులో సు. రాళ 3 ఆడి 3 ఎత్తులో బమళ 4 తో గాని ఆట నడిపించాలి.

నిరాకరించిన మంత్రి బంటు గేంబిట్టులో తెల్లకాయకు స్థిరమైన లాభం చేకూరుతుంది. మొదటి ఎత్తులో బ. మ 4 ఆడిన తర్వాత నలుపు బ. మ 4 ఆడి మళబంటుకు పగయే ప్రాటు చేసి వాచేయక పోయినా, 2. బ మళ 4 ఆడేఆట పాటించాలి. కాని, యీ రెండువిధాల్లోనూకూడా ఆపకైన గేంబిట్టులేదు.

1. బమ4	బమ4
2. బమళ4	బ×బ

అయినతర్వాత వరుసలుకొన్న బంటును తెల్లకాయతేలికగా సంపాదిస్తుంది కాయల విన్యాసంలో వెనుకపడకుండానే.

అయితే, మంత్రి శకటుబంటును దంపుకిచ్చి దాని విలువను వెంటనే సంపాదించడం ఆటలో తమాషా అందానికేనా? ఈ బంటును తిరిగి సంపాదించటానికి వెంటనే ప్రయత్నిస్తే అసలు దానిని యెందుకు బలియివ్వాలికి దీనికి సరియైన కారణాలు లేకపోలేదు. కాని అన్నిటికీకి ముఖ్యమైన కారణం చాలా ముఖ్యమైన మంత్రి శకటుశ్రేణిలో స్థానాక్రమణ ముందుగా చేయగలగడమే. మంత్రి బంటుగేంబిట్టులో మంత్రి శకటుబంటును బలియిచ్చి ఆటసాగించినట్లుగానే రాజు శకటుబంటును బలియిచ్చి రాజు బంటు గేంబిట్టుకూడా ఆడతారు. కాని యీ ఆటలో రాజు సాధారణంగా రాజుపైపు కోటకట్టి వుండటంచేత తెరపిగా ఉంచబడ్డ రాజు శకటుశ్రేణి ఒడుగుడుకులనో కూడుకొన్న ఆటగా పరిణమింపచేస్తుంది. మంత్రి శకటుశ్రేణి అవిభంగా కాకుండా తెరపిశ్రేణి సంపాదించకలిగినవారికి ఆటలో కొంత బలాన్ని చేకూరుస్తుంది. 1. బ. మ 4 తర్వాత 2 బ మళ 4 ఆరవడంలో ఉన్న ప్రధాన మాత్రం యిదే.

తెల్లబలాని కేర్పడుతున్న యీ ఆనుకూలాన్ని కుదరకుండా చేయటానికి జర్మన్ యోధుడు డాక్టరు పెర్లాన్ ఒకయత్తు సూచించాడు. అది. బ. మ ళ 4! యెత్తు లివ్వ.

1 బ.మ 4	బ.మ 4
2 బ.మళ 4	బ.రా 3
3 సు.మళ 3	బ.మళ 4

ఈ యెత్తులో అందం 3... బ. మళ 4 వెంటనే ఆడటంలోనే ఉంది. ఇట్లా కాకుండా తెల్లబలాన్ని మంత్రిశకటు రెండు సుర్రాలు ముందుకు తీసికొనివచ్చేవరకూ ఆగినతర్వాత యయితే ఈయెత్తు నిరుపయోగమే కాకుండా ప్రమాదకరంగాకూడా పరిణమిస్తుంది.

3 ఎత్తులో తెల్లకాయ సు.రాళ 3 ఆడి నప్పటికిన్నీ పెర్లాన్ డిఫెన్సు సరియైన యెత్తుగానే పరిణమిస్తుంది. 3. సు.మళ 3 కు ఇంకొక సరియైనజవాబు, 3....., శకు 5 (నింజోవిచ్ ప్రణాళిక) ఈ యెత్తువలన మంత్రిసర్రం కొంతసేపు ప్రదర్శితంగా ఉండిపోతుంది. పెర్లాన్ డిఫెన్సులో యిరుపక్షాలవారికిన్నీ అభిమతమైన ఆటయేర్పడి ఎవరివద్ద నిశ్చరమైన పరుగుంటుందో వారికి గెలవటానికి అవకాశాలు యెక్కువ కలుగుతాయి.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, పవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

దాదా అండ్ కో., సి. టి. మద్రాసు